నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

ఆదివారం 1 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 1, 2023 | VIKARABAD | పేజీలు PAGES : 12



ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న పూర్యానాయక్‌తండా ప్రజలు

## గులాబీ గుబాళింపు

బీఆర్‌ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో గులాబీ పార్టీలో చేరిన 150 మంది కాంగ్రెస్ నాయకులు

7

సెంటర్ స్ప్రెడ్‌లో..

# నో కాంగ్రెస్ ఓన్లీ బీఆర్ఎస్

## జిల్లాలో కాంగ్రెస్ కనుమరుగే..

- అభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్‌వైపే నిలుస్తున్న ప్రజానీకం
- నాలుగు నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్‌కు ఎదురుగాలి
- రేవంత్‌రెడ్డికి మరోసారి షాకిచ్చేందుకు సిద్ధమైన కొడంగల్ ప్రజలు
- స్థానికేతరుడు, అవినీతి ముద్రతో వికారాబాద్‌లో ప్రసాద్‌కుమార్‌కు వ్యతిరేకత
- పరిగిలో ప్రగతి వెంటే సబ్బండ వర్ణాలు..
- తాండూరు అభ్యర్థి ఎంపికలో రేవంత్ వర్సెస్ సీనియర్ల మధ్య కుమ్ములాట





**జిల్లాలో కాంగ్రెస్‌కు మరోసారి భంగపాటు తప్పేలాలేదు.** అంతర్గత కుమ్ములాటలు, అమలుకు సాధ్యంకాని హామీలు, అభ్యర్థుల అవినీతి, అక్రమాల చిట్టాతో జనం కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలో లేరు. గత ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున గెలిచిన రోహిత్‌రెడ్డి సైతం అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరడంతో నాలుగు నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్‌కు ఎదురుగాలే వీస్తున్నది. 60 ఏండ్లలో కాంగ్రెస్ చేయలేని ప్రగతిని, సీఎం కేసీఆర్ కేవలం తొమ్మిదేళ్లలోనే చేసి చూపించడంతో ప్రజలు బీఆర్‌ఎస్‌కే జై కొడుతున్నారు. కాంగ్రెస్ హయాంలో జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు, శాటిలైట్ టౌన్‌షిప్ వంటి వాటిల్లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిన విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి మరోసారి షాకిచ్చేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. మళ్లీ పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించుకొని ప్రగతికి పట్టం కట్టాలనే యోచనలో ఉన్నారు. వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్‌కుమార్ స్థానికేతరుడు కావడం, అవినీతి ఆరోపణలు ఉండడంతో మరోసారి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను గెలిపించుకోవాలని ప్రజలు చూస్తున్నారు. పరిగి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి విజయం నల్లేరుమీద నడకే కానున్నది. కాంగ్రెస్ హయాంలో రామ్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నా.. ఎలాంటి అభివృద్ధి చేయకపోవడంతో ఆయనకు ఓట్లు పడే పరిస్థితిలేదు. ఇక తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ విషయంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వర్సెస్ ఆ పార్టీ సీనియర్ల మధ్య చిచ్చురేపినట్లు చర్చ జరుగుతున్నది. ఇక్కడ బరిలో ఎవరున్నా మరోసారి పైలట్ రోహిత్‌రెడ్డి విజయం ఖాయమనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

–వికారాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ)





పెద్దేముల్ మండలం బుద్దారం మార్గంలో బ్రిడ్జి లేనప్పుడు ఇలా..





బుద్దారం మార్గంలో బ్రిడ్జి నిర్మాణంతో తీరిన అవస్థలు

## నాడు అధ్వానం.. నేడు అద్భుతం

- బీఆర్‌ఎస్ హయాంలో తీరిన ప్రయాణ కష్టాలు
- రూ.వందల కోట్ల నిధులతో నదులు, వాగులు, కాలువలపై వంతెనల నిర్మాణంతో సాఫీగా ప్రయాణం
- మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు

సెంటర్ స్ప్రెడ్‌లో..

# భూ నిర్వాసితులకు అండగా సర్కార్

- ఎలాంటి నష్టం కలుగకుండా పరిహారం అందజేత
- రూ.242 కోట్ల పరిహారం రైతులు, దేవాదాయశాఖ ఖాతాల్లో జమ
- మంత్రులు పట్లోళ్ల సబితారెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి వెల్లడి
- 335 మంది భూ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాలు అందజేత

7



ఇండ్ల స్థలాల పట్టాలు అందజేస్తున్న మంత్రులు సబితారెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

భూ నిర్వాసితులకు తెలంగాణ సర్కార్ అండగా ఉంటుందని మంత్రులు పటోళ్ల సబితారెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండలంలోని సీతారాంపూర్ పారిశ్రామిక వాడలో భూములు కోల్పోయిన 335 మంది కౌలు రైతులకు శనివారం చేవెళ్లలో జరిగిన కార్యక్రమంలో ఇండ్ల స్థలాల పట్టాలను చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. భూమి కోల్పోయిన రైతులకు నష్టం కలుగకుండా పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. సీతారాంపూర్‌కు సంబంధించి రూ.242 కోట్ల పరిహారాన్ని కౌలు రైతులు, దేవాదాయశాఖలకు చెందిన ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. -షాబాద్, సెప్టెంబర్ 30